RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి19 పేజీలు 08 గురువారం 03 జులై 2025

# ఇంటర్ మీడియట్ చదవాలి

మన సాక్షి గొంతుక డెస్క్ పదో తరగతిలో భారీ సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని, అలాంటి తెలివైన విద్యార్థులు ఉన్నత విద్యలు చదివేలా చూడాల్సిన బాధ్యత మనకుందని, కాబట్టిన ప్రతి పదోతరగతి ఉత్తీర్ణుడైన విద్యార్థిని ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలని అధికారులకు తెలిపారు రేవంత్ రెడ్డి. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని... ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు



# హెలీకాప్టర్ నుంచి డబ్బుల వర్షం




మన సాక్షి గొంతుక డెస్క్ 58 ఏళ్ల డారెల్ "ప్లాంట్" థామస్ తన ప్రజలకు ఇచ్చిన చివరి బహుమతి. అతని అంత్యక్రియల రోజున, అతని కుమారులు డేరెల్, జోంటే డబ్బును, గులాబీ రేకులను ఒక హెలికాప్టర్ నుండి జారవిడిచారు. కానర్ స్ట్రీట్ సమీపంలోని గ్రాటియట్ అవెన్యూ మీదుగా హెలికాప్టర్ నుండి వేల డాలర్లు, గులాబీ రేకులు పడ్డాయి. జూన్ 27న మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో సుమారు %వి%5,000 (రూ. 4,27,700) నగదు వర్షం కురిపించారు. ఆయన సమాజానికి ఎంతో మంచి చేశారని, ఎన్నో దానాలు కూడా చేశారని అతడి బంధువులు తెలిపారు. ఇది తాము ఆయనకు ఇస్తున్న నివాళి అని వివరించారు.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని కి 6 నెలల జైలు

మన సాక్షి గొంతుక డెస్క్ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్షపడింది. కోర్టు ధిక్కరణ కేసులో బంగ్లా న్యాయస్థానం ఆమెకు ఈ శిక్ష విధించిందని బుధవారం(జులై 2న) అక్కడి మీడియా కథనాలు ఇస్తోంది. గత ఏడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పదవి కోల్పోయి, దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే.అయితే.. గత ఏడాది అక్టోబర్‌లో షేక్ హసీనా.. రాజకీయ నాయకుడు షకీల్ అకాండ్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్ అయ్యింది. అందులో న్యాయవ్యవస్థను బెదిరించేలా ఉన్న వ్యాఖ్యలపై కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఈ వ్యాఖ్యలకుగానూ హసీనాకు ఆరు నెలలు, షకీల్ బుల్బుల్‌కు 2 నెలల జైలు శిక్ష విధిస్తూ జస్టిస్ ఎం.డి. గోలం మోర్టుజా మొజుందర్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం తీర్పు ప్రకటించింది.



# వాట్సాప్‌లో డాక్యుమెంట్ స్కానింగ్ ఫీచర్



మన సాక్షి గొంతుక డెస్క్ వాట్సాప్ లో ఎట్టకేలకు ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్న డాక్యుమెంట్ స్కానింగ్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ ఫీచర్ ప్రస్తుతం ఎంపిక చేసిన బీటా టెస్టర్లకు మాత్రమే అందిస్తుంది.ఐఫోన్ వినియోగదారులు ఇప్పటికే ఈ ఫీచర్‌ను పొందారు. కానీ ఇప్పుడు ఇది ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫామ్‌లో కూడా అందుబాటులోకి వచ్చింది.




# కొవిడ్ టీకాలపై తప్పుడు ప్రచారంఆపండి..

## ఆకస్మిక మరణాలకు వ్యాక్సిన్ కారణం కాదంట!

మన సాక్షి గొంతుక డెస్క్ ఐసీఎంఆర్, ఎయిమ్స్, ఎన్‌సీడీసీ సంస్థలు కలిసి దీనిపై విస్తృతంగా అధ్యయనం నిర్వహించి కీలక విషయాలు వెల్లడించాయి.ఈ అధ్యయనాల్లో కోవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గతంలో ఉన్న జన్యుపరమైన సమస్యలు, జీవనశైలి కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు మాత్రమే ఎక్కువగా ఆకస్మిక మరణాలకు కారణమని తేలింది.అధిక సంఖ్యలో టీకాలు వేసినప్పటికీ, తీవ్రమైన దుష్ప్రభావాలు చాలా అరుదుగా నమోదైనట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. "కోవిడ్ వ్యాక్సిన్లు భారత్‌లో సురక్షితమైనవే. టీకాలపై నమ్మకాన్ని దెబ్బతీసే అసత్య ప్రచారాలు తగ్గించాల్సిన అవసరం ఉంది. వాస్తవానికి, కోవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే లక్షల మందికి ప్రాణాలు నిలిచాయని గుర్తించాలి" అని సంస్థలు పిలుపునిచ్చాయి.ఈ అధ్యయనం ద్వారా కోవిడ్ టీకాలు ఆకస్మిక మరణాలకు కారణం అన్న అభిప్రాయం తప్పుబడినట్టు స్పష్టమైంది. ప్రజలు టీకాలపై ధైర్యంగా నమ్మకంతో ముందుకు వెళ్లాలని, ఆరోగ్యానికి సంబంధించిన పుకార్లను వ్యాప్తి చేయకుండా జాగ్రత్త వహించాలని అధికారులు సూచిస్తున్నారు.

# కుప్పం'పై సీఎం వరాల జల్లు

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భారీగా హామీలు ప్రకటించారు. కుప్పం ప్రజలకు నూతన ఆశలు నూర్చే విధంగా, ఆయన పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.కుప్పంరైల్వే స్టేషన్ ఆధునీకరణ, కుప్పం-హొసూరు మధ్య మరో రహదారి నిర్మాణం వంటి పలు మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టిసారించింది. రూ.1,290 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. విద్యుత్, రవాణా, తాగునీరు తదితర అంశాల్లో కుప్పానికి అత్యాధునిక సౌకర్యాలు అందించాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం జలాలను కుప్పానికి తీసుకురావడానికి రూ.3,890 కోట్ల ప్రణాళికను సీఎం ప్రకటించారు.




# అండగా ఉంటాం

## సింగయ్య, జయవర్ధన్ కుటుంబాలకు వైఎస్ జగన్ భరోసా

మన సాక్షి గొంతుక డెస్క్ రెంటపాళ్ల పర్యటనలో మృతి చెందిన చీలి సింగయ్య, పాపసాని వెంకట జయవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు.పార్టీ తరపున అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.తొలుత చీలి సింగయ్య భార్య లూర్దు మేరి, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు. ఇప్పటికే ఆ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది. రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందజేసింది. ఈ తరుణంలో సింగయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన వైఎస్ జగన్.. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటామని తెలిపారు.





## హిందీ పండిట్ దుర్గా నాయక్ ఆకస్మిక మరణం

# విద్యార్థుల్లో కానికి తీరనిలోటు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ హిందీ పండిత్ సపాడు దుర్గా నాయక్ ఆకస్మిక మరణం విద్యార్థుల్లోకానికి తీరని లోటు అని టీఆర్జీఎస్ రాష్ట్ర ఉద్యోగ విభాగం అధ్యక్షులు జటావత్ చంద్రుడు నాయక్, యమ్ ఈ ఓ గుండా కృష్ణ మూర్తి అన్నారు.బుధవారం హాలియా దుర్గ నాయక్ ఇంటిదగ్గర వారి పార్థ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలకుర్తిలో నవోదయ పాఠశాల ప్రారంభంలో దుర్గ నాయక్ అభివృద్ధిలో తన పాత్ర గణనీయంగా ఉందని సుదీర్ఘకాలం అక్కడ టీచర్ గా పనిచేసి తరువాత హాలియా హైస్కూల్లో టీచర్ గా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. హిందీ పండిట్ విద్యార్థులలో తనదైన ముద్రను వేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ జి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక్,ఉపాధ్యాయులు నోవా,ప్రశాంత్ నాయక్,వీరాసింగ్ నాయక్,%ం% సైదా నాయక్,మన్నెం వెంకటేశ్వర్లు యాదవ్,మాజీ కౌసలర్ వర్రా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఎస్ ఐ సతీష్ ను సన్మానించిన నద్దునూరి రఘు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 2 హైదరాబాద్ నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు ఈ సందర్భంగా ఆత్మకూరు మండలం సిఐ సంతోష్ కుమార్ నీ కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నద్దునురి రఘు మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో శాంతిభద్రత ల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తూ యువత పెడదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటూ చట్టపరిధిలో వ్యవరిస్తూ ముందుకు సాగుతున్న సిఐ కి ఎస్ఐ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆయన అన్నారు.

# వెంటిలేటర్ పై నటుడు ఫిష్ వెంకట్..



ఖిల్లా ఘన పూర్ మండల్ జులై 02(మన సాక్షి గొంతుక ):సినీ నటుడు ఫిష్ వెంకట్ అనారోగ్యం తో బాధ పడుతూ హైదరాబాద్ లో ఓ అస్పత్రి లో చికిత్స పొందుతున్నారు ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమం గా ఉన్నట్లు తెలుస్తుంది రెండు కిడ్నీ లు పా డవడం తో గత వారం రోజు లు గా వెంటి లెటర్పై వెంకట్ కి ట్రీట్మెంట్ చేస్తున్నారు వైద్య ఖర్చులకు సహాయం కోసం కుటుంబికు లు ఎదురు చూస్తున్నారు తెలుగు ఇండస్ట్రీ లో స్టార్ హీరోలందరితో కలిసి నటించిన వెంకట్ ప్రేక్షకులను కడుపు బ్బా నవ్వించారు.



## పుట్టు చీర పుట్టు పంచె కార్యక్రమం లో పాల్గొన్న..మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఖిల్లా ఘనపూర్ మండల్. జులై 02(మన సాక్షి గొంతుక ):హైదరాబాద్ కర్మన్ ఘాట్ సితార బన్క్విట్ హాల్ లో జరిగిన చిన్న మందడి గ్రామానికి చెందిన రాంరెడ్డి సంగీత ఆహ్వానం మేరకు వారి కుమార్తె సాయి శ్రీ పుట్టుచీర కుమారుడు పుట్టు పంచె వేడుక కి హాజరై చిన్నారులను ఆశీర్వాదించిన నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట వనపర్తి మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మా రెడ్డి మండలధ్యక్షుడు రాజప్రకాష్ రెడ్డి, నాయకులు శశి వర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ జగదీశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు రాజకీయ ప్రతి నిధ్యం కల్పించాలి...



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 02 (మన సాక్షి గొంతు క):స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ చైర్మన్ మొహమ్మద్ షఫీ అహ్మద్ ఖాన్ , వైస్ చైర్మన్ దైనంపల్లి మల్లికార్జున్, ప్రధానకార్యదర్శి బెస్తా యాదగిరి, శబరిచావ్ల, శ్రీకాంత్‌రెడ్డి, మదుసుధన్, భాస్కర చారీ,గణేష్ తదితరుల ప్రతినిధులబృందం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఈరోజు మినిష్టర్ క్వాటర్స్‌లో కలసి స్థానిక సంస్థలలో వికలాంగుల ప్రాతినిధ్యం కల్పించడం గురించి చర్చించి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మొహమ్మద్ షఫీ అహ్మద్ ఖాన్ , వైస్ చైర్మన్ దైనంపల్లి మల్లికార్జున్ లు మాట్లాడుతూ 2024లో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ (%రూ×జజ%) విడుదల చేసిన మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం వికలాంగులకు స్థానిక సంస్థలలో నామినేషన్ ద్వారా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే హామీని అమలుచేయాలని మంత్రిని కోరినట్టు తెలిపారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఇద్దరేసి వికలాంగులను (వీరిలో ఒకరు మహిళ) ప్రభుత్వం నామినేట్ చేయడంవల్ల ప్రభుత్వానికి ఏలాంటి ఆర్థికభారం పడదని మినిష్టర్ దృష్టికి తీసుకెళ్ళామని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలును ఆదర్శంగా తీసుకోవాలని , 2021వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రం స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పంచాయతీరాజ్ చట్ట సవరణ చేస్తూ అమలు చేస్తుందని, అంతేకాకుండా 2019 లో చత్తీస్గడ్ రాష్ట్రం స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించి న్యాయం చేసిందని అన్నారు. రెండు రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్టు తెలిపారు. కొద్ది రోజులముందే కాంగ్రెస్ కూటమికి చెందిన డీఎంకే ప్రభుత్వం తమిళనాడు రాష్ట్రంలోపంచాయతీరాజ్ చట్ట సవరణ చేస్తూ వికలాంగులకు స్థానిక సంస్థలలో భాగస్వామ్యం కల్పించిందని తెలసారు. రానున్న స్థానిక సంస్థలకు ఎన్నికల కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఇది చారిత్రక నిర్ణయంగా నిలిచే అవకాశం అని తెలిపారు. "రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా వికలాంగుల గొంతు వినిపించదు. అందుకే ఈ హక్కును అమలు చేయాల్సిన సమయం ఇది," అని అన్నారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పిస్తే కొంతమేరకైనా మా తలరాతలను మేమే మార్పు చేసుకునే దిశగా అడుగులు వేస్తామని ఆకాంక్షిస్తున్నాము. రాష్ట్రవ్యాప్తంగా 21 రకాల వైకల్యాలు గల, మొత్తంగా 20 లక్షల దివ్యాంగుల జనాభా కలిగి మా కుటుంబాలతో కలిపి దాదాపు కోటికి పైగా జనాభాను ప్రభావితం చేసే ఆవశ్యకత ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూల నర్ణయం తీసుకునేలా మంత్రి లక్ష్మణ్‌కుమారు గారు కృషి చేయాలని కోరారు. మంత్రి గారు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి గారి దృష్టి కి తీసుకెళ్ళి స్థానిక సంస్థల లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం కృషి చేస్తామని అన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. సీఐటీయు పిలుపు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధిజూలై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. వెంకటస్వామి వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో, సంఘాల,మర్లపల్లి గ్రామాలలో సార్వత్రిక సమ్మె బుక్ లెట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జూలై 9 న, కేంద్రం తెచ్చిన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా జరిపే ఈ సమ్మె లో జిల్లా లోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక వర్గ హక్కులను రద్దు చేస్తామంటే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని, కార్మిక వర్గ పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని అన్నారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు లేకుండా, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేసి, కార్మికులను సంఘాల నుండి దూరం చేసేందుకు దీని ద్వారా పెట్టుబడిదారుల దోపిడీని విస్తృత పరిచేందుకు కేంద్రం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు.కార్మిక వర్గాన్ని ఐక్యం కానీయకుండా విభజన రాజకీయాలను పెంచేందుకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగించేందుకు, కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు కేంద్రం కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం కార్మిక చట్టాలకు సవరణ చేసి,కార్మిక సంఘాల నిర్వీర్యం చేసి కార్పోరేట్ శక్తులను దేశాన్ని అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగానే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చామని తెలిపారు.కార్మిక వర్గానికి శ్రమకు తగ్గ ఫలితం దక్కనీయకుండా కనీస వేతనాలు అందించకుండా,ఎటువంటి సామాజిక భద్రత పథకాలు అమలు చేయకుండా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం తీసుకొచ్చిందని విమర్శించారు.జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వివోఎల సంఘం గద్వాల మండల అధ్యక్షుడు తిమ్మప్ప వసతి గృహ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరాజు, ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య కార్మికులు రాజు పద్మ గ్రామపంచాయతీ కార్మికులు రవి శరబన్న దేవన్న భవన నిర్మాణ కార్మికులు శివ హరికృష్ణ మధ్యాహ్నం భోజనం కార్మికులు సునీత గోవిందమ్మ ఆశా వర్కర్లు శివమ్మ సుశీల వసతి గృహ కార్మికులు రామేశ్వరమ్మ సరస్వతి రైతులు రామకృష్ణ బీసన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమంలో 82 రోజులు జైలుకెళ్ళిన జీవితాన్ని గుర్తు చేసుకున్న మలిదశ

# ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ తెలంగాణ మలిదశ ఉద్యమం ఉదృతంగా నడుస్తున్న ఆ రోజుల్లో నామీద అక్రమంగా నమోదు చేసిన పీడీ యాక్ట్ కేసులో 82 రోజులు జైలు జీవితాన్ని గడిపిన అ జైలును, ఆ జైలు గోడలను అప్పుడు జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను, ఉద్యమ గుర్తులను (2-7-2025) యాది చేసుకుంటున్నా తెల%శీ%గాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి




# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని కలిసిన నందకిషోర్ గుప్తా



హైదరాబాద్, జూలై 2 (మన సాక్షి గొంతుక):తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ గారెపు రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా బుధవారం నాడు హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాల వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ..తెలంగాణలో బీజేపీని బలోపేతం చేయడంలో కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుంది. కార్యకర్తలకు ప్రోత్సాహం కల్పిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చేకూర్చే పనిలో ముందు వరుసలో నడవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలి" అని ఆకాంక్షించారు.అదేవిధంగా నూతన అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుత"ప్రతి మండలంలోనూ బీజేపీ ప్రాభవాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. అన్ని వర్గాల నైతిక మద్దతుతో బీజేపీని గ్రామీణ స్థాయిలో విస్తరించేందుకు కృషి చేస్తాం" అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

# బ్యాండ్ వాయిద్య కళాకారుల కమిటీ ఎంపిక

## జనగామ జిల్లా అధ్యక్షులుగా ఎండి బషీర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా బ్యాండ్ వాయిద్య కళాకారుల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా మహ్మద్ అఫ్జల్ (బాబు జనగాం),మహ్మద్ బడేమియా (జఫర్గఢ్),అధ్యక్షులుగా మహ్మద్ బషీర్ పాషా(గూడూరు),ఉపాధ్యక్షులుగామహబూబ్‌పాషా(ఇప్పగూడెం),కొలిపాక మల్లేషం(వడ్లకొండ),పొలిపాకపోషయ్య(ఎర్రగొల్లపహాడ్),కార్యదర్శిగా యామతి సుధాకర్(ఖిలాషాపూర్),సహాయకార్యదర్శి మహేశ్(బచ్చన్నపేట),సహాయ కార్యదర్శి బాబుమియా( కంచనపల్లి) సహాయ కార్యదర్శి అబ్బాస్ అలి(కొత్తపల్లి) లతో పాటు కార్యవర్గం సభ్యులుగా ఎండి అంకూస్,తేజవత్ కుమార్,ఎండి యాకూబ్,గుగులోతు శ్రీను,అన్వర్ మియా,అమీర్,సిద్దులు,జహంగీర్, వంగ శ్రీనివాస్,అయిలయ్య, కొమురయ్య,అయిలయ్య (ఘన్పూర్),రాపాక నాగరాజులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎండి బషీర్ మాట్లాడుతూ జిల్లా బ్యాండ్ వాయిద్య కళాకారుల కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.తనపై విశ్వాసంతో ఇచ్చిన బాధ్యతలను వమ్ము చేయకుండా బ్యాండ్ వాయిద్య కళాకారుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు.




# పోషమ్మ గుడి అభివృద్ధికి రూ.1.11 లక్షల విరాళం

**లింగంధన గ్రామ దేవాలయానికి వి. లక్ష్మీనారాయణగౌడ్ దాతృత్వం**

**దేవస్థాన కమిటీ నుంచి కృతజ్ఞతలు, గ్రామస్థుల నుంచి ప్రశంసలు**

షాద్‌నగర్, జూలై 2 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో నిర్మాణం జరుపుకుంటున్న పోషమ్మ గుడి అభివృద్ధికి షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వి.లక్ష్మీనారాయణగౌడ్ రూ.1,11,000 విరాళాన్ని అందజేశారు. గ్రామస్తుల కోరిక మేరకు దేవస్థాన అభివృద్ధికి ఆయన ఈ సహాయాన్ని అందించగా, గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన ఈ ఆర్థిక సహాయం ప్రతి ఒక్కరినీ గర్వపడేలా చేసిందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు."ఈ విరాళం ఆలయ నిర్మాణాన్ని వేగవంతం చేస్తుంది. భక్తుల నమ్మకాన్ని బలపరిచే దిశగా ఉపయోగపడుతుంది. గ్రామస్థుల సహకారంతో పోషమ్మ గుడిని మరింత అభివృద్ధి చేస్తాం," అని దేవస్థాన సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగిళ్ళ చిన్న రామస్వామి, ఎన్. కృష్ణయ్య, ఎన్. జంగయ్య, ఎన్. కృష్ణ, ఎన్. బాబు, ఎన్. ఇస్తారి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ప్రజా భవన్ కు వెల్లువెత్తిన 280 వినతి పత్రాలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 2 హైదరాబాద్ వినతి పత్రాలు ప్రజాభవన్ లో సమర్పించి నెలలు కావస్తున్న తమ సమస్యలు పరిష్కారం కావడంలేదని ఈరోజు ప్రజల నుండి అధికారులకు 280 వినతి పత్రాలు తిరిగి సమర్పించారు. గతంలో ఫిర్యాదు చేసిన కూడా అధికారులు పట్టించుకోవడం లేదని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో వందలాదిమంది తమకున్న సమస్యలపై రెండోసారి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈసారైనా మా సమస్యను పరిష్కరించాలని వారంతా కోరారు. ప్రజా భవన్ వద్ద ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ చిన్నారెడ్డి నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని అధికారులు ప్రజలకు తెలిపారు.

# రామకృష్ణాపూర్ కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 02.మంచిర్యాల నుండి రామకృష్ణాపూర్ పట్టణానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంచిర్యాల డిపో మేనేజర్ శ్రీనివాస్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రామకృష్ణాపూర్ పట్టణానికి గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీ సేవలు లేవని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటైన నేపథ్యంలో ఆర్టీసీని పునరుద్ధరించాలని డిపో మేనేజర్ కు వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. డిపో మేనేజర్ స్పందించి వారం రోజులలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేసేలా చొరవ తీసుకుంటామని తెలిపినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, కాదండి సాంబయ్య, మామిడి గోపి, వనం సత్యనారాయణ, మొండి ,మారేపల్లి రవి ,చందర్, సిరికొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ కాలనీలో సీసీ రోడ్డుకు శుభారంభం

షాద్‌నగర్, జూలై 2 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):మక్త అంబేద్కర్ కాలనీలో రహదారి కలలు నేడు సాకారమయ్యాయి. కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఉదయం మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలు గుర్తించి, పక్కాగా ప్రణాళికలు రూపొందించాం. కాలనీలో తరచూ ఎదురయ్యే రవాణా సమస్యల నివారణకు ఇది సరైన పరిష్కారం. పనులను ప్రామాణికంగా, వేగంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్కు సూచించాం. ఇది అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తుంది," అని తెలిపారు.అలాగే కాలనీవాసులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.ఇన్నేళ్లుగా నీటిమట్టిన దారుల్లో నడవటం మాకు పెద్ద కష్టంగా మారింది. ఇప్పుడైనా సీసీ రోడ్డు రావడం ఎంతో సంతోషంగా ఉంది. దీనికోసం కృషి చేసిన ఆయిల్ కుమార్‌కు ధన్యవాదాలు," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల నడుమ సీసీ రోడ్డు పనులకు శుభప్రారంభం జరగగా, అభివృద్ధి పనులు వేగంగా పూర్తవాలని ప్రజలు ఆకాంక్షించారు.



# గోల్కొండ జగదాంబికా అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 2 హైదరాబాద్ మంగళవారం నుండి గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారి హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం రూ 3.29.262 నగదు రూపేనా వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఇంకా బంగారం కాయిన్ల రూపంలో వచ్చిన ఆదాయం లెక్కింపవలసి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంటిబాబు ఈవో వసంత అధికారి నరేష్ నర్సింగ్ రావు చంద్రశేఖర్ శంకర్ వృత్తి పని వారి సంఘం అధ్యక్షుడు తంగడపల్లి శివశంకర్ సర్వే చారి సురేష్ చారి డప్పు రవి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ గుడి లో శాఖాంబరి ఉత్సవాలు ప్రారంభం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ లమన సాక్షి గొంతుక జూలై 2 హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో ఆషాడమాసం సందర్భంగా శాకంబరీ ఉత్సవాలు బుధవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో పెద్దమ్మ ఆలయాన్ని అధికారులు కొన్ని క్వింటాళ్ల కొద్ది కూరగాయలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు శాకంబరి ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల వాసులే కాకుండా నగర చివర ఉన్న వివిధ గ్రామాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్ లో గంటల తరబడి నిలుచుని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. నగరంలో వర్షం కారణంగా భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహణ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో మధిర ఏఎస్ఐ లచ్చు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బి.అంజన బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో ఏఎస్ఐ లచ్చు విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియాలో జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచార గోప్యత, ఫిషింగ్,మాల్వేర్ దాడులు వంటి అంశాలపై అవగాహన కల్పించడమే కాక సైబర్ నేరగాళ్లు ఉపయోగించే పద్ధతులు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం,బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం వంటి వాటిపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.చందు,బి.శ్రీనివాస రావు మరియు పోలీస్ బృందం, విద్యార్థినీ విద్యార్థులు హాజరై, తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ సైబర్ భద్రతపై విలువైన సమాచారాన్ని పొందారు. సదస్సు అనంతరం అంజన బాబు మాట్లాడుతూ ఈ ఇలాంటి సదస్సు వలన విద్యార్థుల అవగాహన కల్పించిన పోలీసు శాఖ వారికి అభినందనలు తెలిపారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన అడ్మిషన్ల సంఖ్య...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 2 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో కంటే ఈ సంవత్సరం అడ్మిషన్లలో ఊహించిన రీతిలో హైదరాబాద్ తొలి స్థానంలో నిలిచిందని కలెక్టర్ హరి చందన అన్నారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో అందించే విద్య వసతులపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నారు. ఇప్పటికే 10 కి పైగా ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి వసతులు సరిగా లేని పాఠశాలను గుర్తించి సరైన వసతులు కల్పించే దిశగా అధికారులను ఆదేశిస్తూ ముందుకు సాగుతున్నారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి బాగా లేకుంటే ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోవైపు పిల్లల యొక్క నైపుణ్యం సైతం కలెక్టర్ స్వయంగా అడిగి పరిశీలించి టీచర్లకు విద్యాధికారులకు పలు సూచనలు చేస్తున్నారు. ఈ సంఖ్య వచ్చే సంవత్సరం వరకు మరింత పెరిగి ప్రభుత్వ పాఠశాల లను మరింత పై స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కలెక్టర్ హరి చందన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# మధిర మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్న బోనకల్ సబ్ యార్డ్ పరిశీలన

**మౌలిక సదుపాయాలు యార్డు నిర్వహణ తదితర అంశాలపై చర్చించిన...మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు**



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్‌డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు మధిర మార్కెట్ యార్డును అభివృద్ధి చేయడానికి చైర్మన్ మరియు పాలకవర్గం అనుమతితో సంబంధిత అధికారులు డిఈఈ ఎల్లేష్,సెక్రటరీ కె చంద్రశేఖర్ మార్కెట్ యార్డ్ ను పరిశీలించి అంచనాలను తయారు చేయుటకు అధికారులు కొలతలను తీసుకున్నారు.అలాగే అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను మరియు యార్డ్ నిర్వాహణ తదితర అంశాలపై చర్చించినారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులుతదితరులు, నాయకులు పాల్గొన్నారు.

# యుగంధర్ రెడ్డికి శుభాకాంక్షలు

**వినతితో పుష్పగుచ్ఛం అందజేసిన కాంగ్రెస్ నేతలు లింగారం సురేష్, ఎర్రోళ్ల జగన్**



షాద్‌నగర్, జూలై 2 (మన సాక్షి గొంతుక):ప్రముఖ వ్యాపారవేత్త మామిడి యుగంధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు లింగారం సురేష్ గౌడ్, ఎర్రోళ్ల జగన్ ఆయనను హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రియమైన స్నేహితుడు యుగంధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు ఆయురారోగ్యాలతో పాటు అన్ని రంగాల్లో విజయాలు అందించాలి" అని ఆకాంక్షించారు.

## వి6 రిపోర్టర్ రాజేష్ తండ్రి దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్‌నగర్, జూలై 2 (మన సాక్షి గొంతుక): శాద్‌నగర్ పట్టణానికి చెందిన వి6 న్యూస్ రిపోర్టర్ రాజేష్ గారి తండ్రి నూలి నర్సింగ్ రావు ఇటీవలే మరణించిన నేపథ్యంలో, ఆయనకు సంబంధించిన దశదినకర్మ కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) నవీన్ కుమార్ రెడ్డి హాజరై, నర్సింగ్ రావు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన మృతి పట్ల తీక్షణ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ నూలి నర్సింగ్ రావు గారు ఒక మంచివ్యక్తిత్వం కలిగిన సానుభూతి పరుడు. ఆయన మృతితో రాజేష్ కుటుంబానికి తీరని లోటు ఏర్పడింది. ఈ శోకం నుంచి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తొందరగా బయటపడాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ కృష్ణ, బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్, సాగర్, మధు, పలువురు స్థానిక ప్రజలు, మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ భారీ సాయం

### ఎల్వోసీ పత్రం అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, జూలై 2:(మన సాక్షి గొంతుక)నందిగామ మండలం వీర్లపల్లి పరిధిలోని అంతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డికు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి రూ. 3 లక్షల 50 వేల ఆర్థిక సహాయం మంజూరు అయ్యింది. బుధవారం షాద్‌నగర్‌లోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో, బాధితుడి కుమారుడికి ఎల్వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాధితులకు మెరుగైన వైద్యం అందేలా పలు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు అనేక మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. ఇది గిరిజనులు, బడుగు, బలహీన వర్గాలకు కొండంత భరోసాగా మారింది" అని పేర్కొన్నారు. ఇలాంటి సహాయ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## లక్ష్మణ్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### శాలువాతో సత్కరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్ నగర్, జూలై 2 (మన సాక్షి గొంతుక): షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల పరిధిలోని తాటిగడ్డ తాండకు చెందిన కాంగ్రెస్ యువనేత జటావత్ లక్ష్మణ్ నాయక్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మణ్ నాయక్‌ను శాలువాతో సత్కరించి, కేక్ తినిపిస్తూ అభినందనలు తెలిపారు. భగవంతుడు ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయుష్షు, సుఖసంతోషాలతో కూడిన జీవితం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ ఎంపీపీలు శివ శంకర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, తాటిగడ్డ తాండ గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నడికూడ మాజీ సర్పంచ్ అయితరాజు జానయ్య ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రంపొడు మండల నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ అయితరాజు జానయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,కంచర్ల విజయేంధర్ రెడ్డి, గుర్రంపోడ్ మాజీ జడ్పీటీసీగాలి రవి కుమార్,మాజీ సర్పంచ్ జానయ్య ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి,తెలుసుకొని సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ రోజుల్లో మనం ప్రతి రోజు రోడ్డు ప్రమాదాలు వార్తలలో,టీవీ లలో చుస్తునాం ప్రతి ఒకరు కూడ రోడ్డు ప్రయాణంలో జాగ్రత్త గా వాహనాలు నడపాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం నడికూడ మాజీ ఎంపీటీసీ కలకొండ కళ్యాణ్,గుర్రంపోడ్ సర్పంచ్ సయ్యద్ మియా,ఉప సర్పంచ్ పగిల్ల లాలయ్య, ఆర్ఎస్ గౌడ్, రావుల శ్రీను,కాంగ్రెస్ మండల నాయకులు,టంగుటూరి సాగర్,మదనబోయిన నాగమణి,గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి సైదులు,మాజీ వార్డు మెంబర్ లు దాసరి లక్ష్మయ్య, కొమ్ము శంకర్, మదనబోయిన కృష్ణయ్య, రాములు,బడేసాబ్ బిచ్చ,రఘు, సైదులు, చింటు,గణేష్, తదితరులుపాల్గొన్నారు.



## వెల్జల్‌లో ఇంద్రమ్మ ఇండ్ల పరిశీలన

### బేస్మెంట్ పూర్తి చేసినవారికి బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేసిన డీఈ సురేష్

తలకొండపల్లి, జూలై 2 (మన సాక్షి గొంతుక): తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామంలో ప్రజా ప్రభుత్వ పథకంలో మంజూరైన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం డిప్యూటీ ఇంజినీర్ (డీఈ) సురేష్, అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) రామచంద్రయ్య కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ సురేష్ మాట్లాడుతూ, "ఇండ్ల నిర్మాణంలో బేస్మెంట్ దశ పూర్తిచేసిన లబ్ధిదారులకు త్వరలోనే బిల్లులు మంజూరు చేస్తాం. పనులు నాణ్యతగా, వేగంగా సాగాలని కోరుతున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హీనా ఆరిఫ్, పులిజాల విష్ణు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. రవి తదితరులు పాల్గొన్నారు.




## ఐ ఎఫ్ టి యు జిల్లా నాలుగో మహాసభ విజయవంతం

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గద్వాల పాత ఎంపీడీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా వాల్మీకి భవన్ వరకు ర్యాలీ నిర్వహించార ర్యాలీ అనంతరం వాల్మీకి భవన్లో %×ఖీఖ% జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్య వక్తగా ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత 29 చట్టాలను సవరించి నాలుగు కోట్లుగా మార్చి పెట్టుబడిదారులకు ధనవంతులకు అనుకూలంగా చట్టాన్ని రూపొందించారు, 8 గంటల పని దినంలో మరల పద్దెనిమిది గంటల పని దినాన్ని తీసుకోరావడానికి కుట్రలు చేస్తున్నారు దీనితో కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ చిన్న ఉద్యోగాలు ఉన్న హక్కులు చట్టాల రద్దుతో శ్రమజీవులుగా బానిసలుగా మార్చబోతుంది కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలు దేశవ్యాప్తంగా కార్మిక వివిధ సమ్మెలో పోరాటాల్లో కోట్లాదిమంది పాల్గొని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమించాలని తెలియజేశారు ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్దన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలను ప్రజలందరూ సంఘటితనం పోరాల్సిన అవక్షకత నేడే మరిత పెరిగిందని గ్రహించి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తుంది %×ఖీఖ% అన్నారు న్యాయవాది మధుసూదన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టాలను ఉల్లంఘిస్తూ కనీస వేతనాలు కార్మిక వర్గాన్ని అమలు చేయట్లేదు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ డైలీ వేతనాల పేరుతో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టడం అందమైన పేర్లతో కార్మికులను నిలువు దోపిడీ పాల్పడుతూ గద్వాల్ జిల్లా గ్రామపంచాయతీ రైస్ మిల్ భవన నిర్మాణం మిషన్ హమాలీతో పాటు వివిధ రంగాల పంచాయతీ కార్మికుల వర్గాన్ని సంఘటన చేసి జిల్లాలో కార్మికుల ఉద్యోగుల ఉపాధి అవకాశాలు మెరుగు కోసం వేతనాల పెంపు కోసం కూలీల పెంపు కార్మికుల హక్కు కోసం చట్టాల అమలు కోసం ఎన్నో సమరసిరిలా పోరాటాలు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమిచేడు కార్తీక్, కోళ్ల అంజి, దానయ్య, హలీం పాషా, హరీష్, జుల్లకల్ మధు కొండాపురం నర్సింలు నాగరాజు గోవిందు బజరమ్మ మద్దిలేటి తిమ్మన్న శాంతన్న సత్యన్నా సువార్తమ్మ రంగమ్మ సంధ్యారాణి తదితర నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలి





మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 02. క్యా తన్ పల్లి మున్సిపాలిటీ శివాజీ నగర్ చెందిన బొమ్మ భూమయ్య గౌడ్ ( 54) గీత కార్మికుడు తాడిచెట్టు ఎక్కి కిందికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు తన కాలికి ఉన్న మోకు జారడంతో తన వెనుక ఉన్న కవచాలు తన ఎడమ చేయి కి బలంగా చీరు కపోయి అధిక రక్తస్రావం జరిగి ప్రాణాల నుండి బయటపడడం జరిగిందనీ ప్రభుత్వం తరఫున తనకు సహాయం చేయాలని వేడుకుంటున్నాడు.



## గడ్డం ఉమాదేవి సదాశయ ఫౌండేషన్ కు మరణానంతరం శరీరం దానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జులై 02. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ గార్డెన్ ఏరియాకు చెందిన గడ్డం ఉమా దేవి జన్మను చరితార్థకం చేసుకొని తన శరీరదానాన్ని సదాశయ ఫౌండేషన్ కు ఇచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గడ్డం ఉమాదేవికి అభినందనలు తెలియజేస్తూ అభినందన సర్టిఫికెట్, ఫౌండేషన్ ఐడి కార్డు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గడ్డం ఉమాదేవి ,రాజేశ్వరరావు, మాడుగుల స్వర్ణ, లక్ష్మీనారాయణ లు వారి మరణానంతరం వారి పార్థివదేహాన్ని సదాశయ ఫౌండేషన్ ద్వారా మెడికల్ కాలేజీకి దానం చేసేందుకు ముందుకు రావడంతో వారిని అభినందించినట్లు తెలిపారు. వారు తమ మరణానంతరం దేహం, అవయవాలు మట్టిలో వృధాగా పోకుండా వారి అవయవాలు ఇతరులకు అవసరమయ్యే విధంగా ఆలోచించి వారి పార్థివ దేహాలను దానం చేయడం గొప్ప విషయం అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళపతి ,శంకర్రావు, జి మనోహర్, ఝాన్సమ్మ, స్వరూపమ్మ, సంధ్యమ్మ, ప్రొఫెసర్ రాజమహేందర్ రెడ్డి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ:- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, రైతులకు జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద ఉచితంగా కంది విత్తనాల మినీ కిట్స్ – చిరు సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు రామ్ రెడ్డి, చంద్రమౌళి, పాండు రంగారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభానికి సిద్ధమవుతున్న మహేశ్వరం.

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కెసి తండా గ్రామపంచాయతీలో మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించిన నూతన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు త్వరలో విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిచన్న లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి తదితరులు సందర్శించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.



## మహేశ్వరం మహిళా కమిటీల నూతన నియామకాలు

### కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించిన నాయకులు

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ ఆదేశాల మేరకు,మహేశ్వరం నియోజకవర్గ మహిళా కమిటీలు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో,మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమత నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలిగా భవనం పద్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రటరీగా సుగుణ,కందుకూరు మండల అధ్యక్షురాలిగా కవిత,కందుకూరు జనరల్ సెక్రటరీగా ప్రభావతి,మీర్పేట్ వైస్ ప్రెసిడెంట్గా రేణుక,జలపల్లి మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా నజీమ్ సుల్తానా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొని, కొత్త కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.

## నర్సింగరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్ష

### వి6 జర్నలిస్ట్ రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, జూలై 2 (మన సాక్షి గొంతుక):కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఆదర్శంగా సేవలందించి మృతి చెందిన నూలి నర్సింగరావు దశదినకర్మ బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి శాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై, నర్సింగరావు కుమారుడు మరియు వి6 రిపోర్టర్ రాజేష్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"నర్సింగరావు మంచి వ్యక్తిత్వం కలిగినవారు. ప్రభుత్వ ఉద్యోగిగా విధులకు నిజాయితీగా పని చేసి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:మాజీ జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, రాజేందర్ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్,మాజీ ఎంపీపీ శివశంకర్, మల్లేశం, విజయ్, తదితర స్థానిక నాయకులు.నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నర్సింగరావు %-% జర్నలిస్టు కేపీ జర్నలిస్టులతో కలిసి నివాళులు అర్పించిన రాఘవేందర్ గౌడ్, ఇతర మీడియా ప్రతినిధుల జర్నలిస్టు సంఘ నేత కేపీ మాట్లాడుతూ"తన ఉద్యోగ జీవితాన్ని ఎలాంటి మచ్చ లేకుండా గడిపిన నిజాయితీ పరుడు నర్సింగరావు. ఆయన మనల్ని శారీరకంగా విడిచిపోయినా, తన విలువలు, విధేయతల ద్వారా శాశ్వతంగా మిగిలిపోయారు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీడియా ప్రతినిధులు:షాద్‌నగర్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కేపీ, లక్కాకుల రమేష్ కుమార్, మామిడి రాజశేఖర్ గౌడ్, ఎమ్.డి. మస్తాన్, ఫయాజ్, గణేశ్, ప్రవీణ్ కుమార్, రాజు, రమేష్, మరియు పలువురు పత్రికా వర్గం సభ్యులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన జ్ఞానేశ్వర్,రాజేందర్ అధికారులను ఘనంగా సత్కరించిన బీజేపీ నేత శ్రీరాములు.

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జ్ఞానేశ్వర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కమిషనర్ రిని స్థానిక బీజేపీ కార్పొరేషన్ నేతలతో కలిసి ఘనంగా సత్కరించారు.అలాగే జాతీయ తపాలా శాఖలో నుండి పదవీ విరమణ పొందిన విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి ని కూడా శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముకేశ్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పెండ్యాల నరసింహ,జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్,మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి,కీసర కృష్ణారెడ్డి,ఇంద్రావతి,రవి నాయక్,కిషోర్,ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్,వెంకట్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, తిరుపతి రెడ్డి,దేవేందర్,దామోదర్ రెడ్డి,విక్కీ సాగర్,లత,కాసోజు అర్పితా చారి,నరసింహ, నాగేష్,రవీందర్ రెడ్డి,ప్రదీప్,సాయి,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 3100 మంది విద్యార్థుల హాజరుతో అద్భుతంగా సాగిన సిప్ అబాకస్ పోటీలు

### 21వ తెలంగాణ ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ - 2025

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) శంషాబాద్ లోని కస్మిక్ కన్వెన్షన్ - 3 లో ఆదివారం 29-06-25 ఉదయం 21వ తెలంగాణ ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ పోటీలు 2025 లో 85 కేంద్రాల నుండి 3100 మంది బాల బాలికలు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా బాల బాలికల మెదడు సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ప్రధాన ఉద్దేశంతో సిప్ అబాకస్ నిర్వహించే ఈ పోటీ మనసు,మానసిక చాతుర్యాన్ని పెంపొందించేందుకు పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. సిప్ అబాకస్ పోటీలో విద్యార్థులు అబాకస్,మానసిక అబాకస్ తదితర మాడ్యూల్స్‌లో ప్రశ్నలకు తక్కువ సమయంలో సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.ఈ సందర్భంగా జరిగిన మానవ కాలిక్యులేటర్ అనే ప్రదర్శనలో పిల్లలు 11 సెకన్లలో 100కి పైగా అంకెలను జోడించి సమాధానాలు చెప్పగలగడం విశేషం.సిప్ అబాకస్ నాగోల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రాధిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 14 మంది పిల్లలు విద్యార్థుల పేర్లు వివరించారు,1వ బహుమతి:-శ్రీ వత్సవ్ రెడ్డి వల్లపురెడ్డి,రితిక్ బోజ్జం,కొల్లిపార పునీత్ సాయి,2వ బహుమతి:-ప్రత్యక్ష సింగ్,గట్టు సౌందర్య,గుంజి హరిక,విహాన్ బోజ్జం,3వ రన్నరప్:అడపా వినయ్, రిషిరాజ్ రాయ్, కాసుల విక్రాంత్,సవితల వీర వెంకట అభిలాష్ శర్మ,సత్యకి మొహంతి,నల్గొండ తరుణ్ సాయి విజేతలుగా నిలిచారు.టీమ్స్ సభ్యులు వారిని హృదయపూర్వకంగా అభినందించారు.ఈ సందర్భంగా చిన్నారులు జీవితంలో ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని కోరుతూ,అశీస్సులు,శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టీమ్ సభ్యులు ఆకాంక్షించారు.



## మహేశ్వరం మండల్ ఐ.ఎన్.టి.యు.సి ప్రెసిడెంట్‌గా శివ యాదవ్ నియామకం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి సర్ చేతుల మీదుగా మహేశ్వరం మండల్ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడిగా మొహబత్ నగర్ గ్రామానికి చెందిన శివ యాదవ్ కి నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ,కార్మికుల హక్కుల కోసం నిబద్ధతతో పనిచేయాలనే ఆకాంక్ష వ్యక్తమైంది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి కార్మిక విభాగం అధ్యక్షులు నడికుడ శివ,ఎస్టీసీఎల్ మాజీ అధ్యక్షులు నేనవత్ రాజు నాయక్,మద్ది కరుణాకర్ రెడ్డి,మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కిచన్న లక్ష్మారెడ్డి అధ్యక్షతన ప్రిపరేటరీ సమావేశం



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా:మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలోని కేఎల్ఆర్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ కిచన్న లక్ష్మారెడ్డి అధ్యక్షతన చేవెళ్ల పార్లమెంట్‌కు సంబంధించిన ప్రిపరేటరీ సమావేశం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామోహన్,చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ %ం% ఎమ్మెల్యే డా.పర్ణికా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్‌లు,కన్వీనర్లు,కోఆర్డినేటర్లు,మార్కెట్ కమిటీ %ం% ఆలయ కమిటీల పాలకవర్గ సభ్యులు, సబ్‌కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగారంలో సీసీ కెమెరాలు ప్రారంభం

### -సిసి కెమెరాల వల్ల దొంగతనాలు చేసేవారిని తొందరగా గుర్తించవచ్చు ఇబ్రహీంపట్నం ఏసిపి




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని సింగారం గ్రామంలో సీసీ కెమెరాలు ఆదిరెడ్డి హరీష్ రెడ్డి, హర్షిద్ వారి సహకారంతో ఏర్పాటు చేశారు. సిసి కెమెరాల ప్రారంభానికి ముఖ్య అతిదులుగా ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, యాచారం ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎసిపి రాజు మాట్లాడుతూ.. సిసి కెమెరాల వల్ల దొంగతనాలు,అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారిని తొందరగ గుర్తించే అవకాశం ఉంటుందని, తద్వారా నేరాలు తగ్గుతాయని వారు అన్నారు.గ్రామంలో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజ హిత కార్యక్రమాలలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వన్నవాడ అరుణ పాండురంగా రెడ్డి, , మాజీ ఎంపిటిసి గాలయ్య,చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు వన్నవాడ రవీందర్ రెడ్డి,యువ నాయకులు కడారి శ్రీశైలం, ఆనంద్ శర్మ,రాఘవేందర్ రెడ్డి,శివ, ప్రకాష్, మాధవ్ ,చంద్రకాంత్, బాలాకుమార్ గ్రామ యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## అప్స స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

### ప్రధానోపాధ్యాయురాలు మాధవి

మన సాక్షి గొంతుక ప్రతినిధి తెలంగాణ బ్యూరో: హైదరాబాద్ కవడీ గూడ డివిజన్ పరిధిలో దోమలగూడ భారత స్కాట్ అండ్ గైడ్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ అప్సాలాంటి స్వచ్ఛంద సంస్థలు వివిధ దాతల ద్వారా విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు విద్యార్థులు అందరూ చిన్నతనం నుండే సేవ గుణమును నైతిక విలువలను పెంపొందించుకోవాలి అన్నారు అనంతరం బిజెపి సీనియర్ నాయకులు కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలని ప్రతి ఒక్కరు కమ్యూనికేషన్ కిల్స్, ఫిట్నెస్ పెంచుకోవాలని క్రీడలలో రాణించాలని అప్స స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు అప్స సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమలక్ష్యాలను సాధించాలంటే చదువుపై కృషి ఎంతైనా అవసరం ఉందని ప్రతి ఒక్కరు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని చిన్నతనం నుండే సేవా గుణం అలవరుచుకోవాలని గురువులను తల్లిదండ్రులను గౌరవించి ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు స్టూడెంట్ లైఫ్ ఈజ్ గోల్డెన్ లైఫ్ నేటి బాలలే రేపటి రేపటి పౌరులు అనుకున్న లక్ష్య లక్ష్యాలను ఇప్పటినుండి సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అప్స స్వచ్ఛంద సంస్థ సహాయ కోఆర్డినేటర్ ముస్తాల లావణ్య పాఠశాల ఉపాధ్యాయులు సీనియర్ జర్నలిస్టు, రమేష్ యాదవ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తు ఆహ్వానం.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 2 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తులకు ఆహ్వానం ఎం డి.పాథాలజీ/మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ/డిసిపి,ఎం. ఎస్.సి. మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ/ఎంఎల్‌టి,బిఫార్మసీ/ఎంఎస్సీజెనెటిక్స్,ఎంబిబిఎస్/ఎంబిబిఎస్(హెూమ్)/బిహెచ్ఎంఎస్,పీజీడీ. క్లినికల్ బయోకెమిస్ట్రీ., అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు.02-07-2025 నుండి 05-07-2025 శనివారం వరకు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కార్యాలయం గద్వాల నందు విద్యార్హతలకు సంబం ధించిన జిరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారంకు జతచేసి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించగలరని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హృదయ రాజ్ ప్రకటన తెలిపారు



మన సాక్షి
గొంతుక
గురువారం 03 జూలై 2025

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి తురకయంజాల్:కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్, అసోసియేషన్ ల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపుమేరకు 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపల్ కార్మికులకు సమ్మె కరపత్రాలు పంచుతూ.. అనంతరం మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి కి సమ్మె నోటీసు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ... శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 24 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లేబర్ కోడ్ లు గనుక అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని, కార్మికుల సమిష్టి భేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని, ఉద్యోగ భద్రత ఉపాధి అవకాశాలు కార్మికులు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ ల అమలును తక్షణమే రద్దు చేయాలని స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి మున్సిపాలిటీలను బలోపేతం చేయాలని, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి, నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లు, శానిటరీ, ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలన్నారు. కార్మికులు వివిధ కారణాల రీత్యా మరణిస్తే దహన ఖర్చులకు 30 వేల రూపాయలు కేటాయించాలని ఎక్స్ గ్రేషియా .5 లక్షల రూపాయలు ఇచ్చి వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని, వారాంతపు సెలవులతోపాటు పండుగల సందర్భంగా సెలవులు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పెరుగుతున్న పట్టణ విస్తరణ కనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ఈ మహేష్ ,ఏ రవి, ఎం సుధాకర్ ,ఎన్ వెంకటేష్ ,సిహెచ్ అంజయ్య, జె సరిత, ఎస్ నరేష్, కే మంజుల తదితరులు పాల్గొన్నారు

## హిమాయత్ సాగర్ చెరువులో సాకలి చందుకు 20 కిలోల చాపలభ్యం

### వేటకు వెళ్లిన మత్స్యకారుడికి అరుదైన లాభం

### కష్టమే ఆయుధంగా వృద్ధిపథంలో యువకుడు




రాజేంద్రనగర్, జూలై 2, (మన సాక్షి గొంతుక)హిమాయత్ సాగర్ చెరువులో బుధవారం అరుదైన మత్స్య వేట జరిగింది. ప్రతిరోజూ వేటకు వెళ్లే సాకలి చందు ఈసారి అదృష్టాన్ని అందిపుచ్చుకున్నాడు. ఉదయం వేటకు వెళ్లిన ఆయనకు ఏకంగా 20 కిలోల చాపలు లభించాయి. ఈ సందర్భంగా సాకలి చందు మాట్లాడుతూ %-% “ఇంతమంది వేటగాళ్లలో నాకు ఇంత చాప దొరకడం చాలా ఆనందాన్నిచ్చింది. ఇదే మా కుటుంబానికి కొంత ఊరటనిస్తోంది,” అని తెలిపారు.ఈ సందర్భంగా యువ నాయకుడు బాలు ముదిరాజ్ మాట్లాడుతూ “చాపల వేటతో పాటు పండ్ల వ్యాపారం చేస్తూ జీవనోపాధిని కొనసాగిస్తున్న చందు, కృషితో ముందుకు సాగుతున్నాడు. ఆదివారం 20 కిలోల చాపలు దొరకడం అతనికి మానసిక ఉల్లాసాన్ని ఇచ్చింది. ఇలాంటి ఘట్టాలు అరుదుగా జరుగుతాయి. హిమాయత్ సాగర్ చెరువులో ఇంత చాప దొరకడం నిజంగా విశేషం,” అని అన్నారు.ప్రతిరోజూ చెరువులో జీవనోపాధి కోసం శ్రమిస్తున్న స్థానిక మత్స్యకారులకు ఇది ఒక ఉత్సాహాన్నిచ్చే పరిణామంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## రాజేంద్రనగర్‌లో సమీక్ష సభ



రాజేంద్రనగర్, జూలై 2 (మన సాక్షి గొంతుక):చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా నియమితులైన నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ కార్యకలాపాలపై ఆయన సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బూత్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించాలన్నదే సమావేశ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.పార్టీ వ్యూహాలు, భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక సూచనలు చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలతో నిత్యం మమేకమవుతూ ఉండాలని నేతలకు సూచించారు. సభకు పలు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు



# జర్నలిస్టుల ఐక్యతే శక్తి!

### ఇళ్ల స్థలాలపై అపోహలు తొలగించాలి రాఘవేందర్ గౌడ్, నరేష్ స్పష్టం

### ఫెడరేషన్ పిలుపు మధ్యవర్తిత్వాలు, చిచ్చు పంచే ప్రయత్నాలకు కౌంటర్ ఇవ్వాలి



షాద్‌నగర్, జూలై 2 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):“విలేఖరుల హక్కులు, సంక్షేమం కోసం టిడబ్ల్యూజెఎఫ్ పోరాటం కొనసాగుతుంది. ఇళ్ల స్థలాలపై తప్పుడు ప్రచారాలు ఆపాలి. జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి” అని టిడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి కె. నరేష్ స్పష్టం చేశారు. విలేఖరుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను నెరపనీయవద్దంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో టిడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ సమావేశం జరిగింది. శక్తివంతంగా జరిగిన ఈ సమావేశంలో విలేఖరుల సమస్యలపై లోతుగా చర్చ జరిగింది. మానవహక్కులు, ప్రెస్‌ఫ్రీడమ్, ప్రభుత్వంపై నిఘా వంటి అంశాల నేపథ్యంలో విలేఖరుల ఐక్యత అత్యవసరం అని స్పష్టం చేశారు.ఇళ్ల స్థలాలపై అసత్య ప్రచారాలు %-% అపోహలు వద్దు అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్“ప్రస్తుతం ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తోందన్నది నిరాధారపు ప్రచారం. ఇది జరగట్లేదు. ఈ అంశంలో తప్పుడు ఆశలు చూపడం, సంఘాల మీదే నిందలు మోపడం అసహ్యం. అధికారికంగా ఇప్పటివరకు ప్రక్రియ మొదలుకాకపోయినా, టిడబ్ల్యూజెఎఫ్ తరఫున వినతులు కొనసాగుతున్నాయి” అని అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ వివరించారు.చిచ్చు పెట్టే ప్రయత్నాలపై తీవ్ర అసంతృప్తి“కొంతమంది వ్యక్తులు, సంఘాల మధ్య విడదీయాలని ప్రయత్నిస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం విలేఖరుల ఐక్యతను చెడగొడుతున్నారు. ఇది శోచనీయమైంది” అని కార్యదర్శి కె. నరేష్ మండిపడ్డారు. ఫెడరేషన్ కార్యాచరణ తీరు, విలేఖరులకు ఇచ్చే ప్రాధాన్యత గురించి వివరణ ఇచ్చారు.జిల్లా నేతలు గళం విప్పారుఈ సమావేశంలో జిల్లా



స్థాయిలోని టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, కె. నరసింహ, అలుగొండ శ్రీనివాస్, మల్లేష్, వెంకటయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ %-% “ఫెడరేషన్ విధానం స్పష్టంగా ఉంది. విలేఖరుల హక్కులు, భద్రత కోసం ఎంతదూరమైనా వెళ్తాం. సంఘాలు ఐక్యతగా ఉండాలి. మీడియా క్రమశిక్షణ పాటించాలి” అని అన్నారు.జర్నలిస్టులకు రక్షణ చట్టం కావాలి తాజాగా విలేఖరులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని ఈ సమావేశంలో తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నట్లు నేతలు పేర్కొన్నారు.నూతన నాయకత్వానికి ఘన స్వాగతం ఈ సందర్భంగా డివిజన్ నూతన అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి కె. నరేష్‌కు సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.పాల్గొన్నవారు వహీద్, ఆనంద్, నరేందర్, రామకృష్ణ, శ్రీనివాస్, మల్లేష్, వెంకటయ్య, తదితరులు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ రామచందర్ రావుకు శుభాకాంక్షలు

### యాచారం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టిన సీనియర్ న్యాయవాది మాజీ ఎమ్మెల్సీ, ఎన్ రామచందర్ రావు ను తన తోటి లీగల్ సెల్ సభ్యులతో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేను అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్రీడా శాఖ మంత్రి కి అభినందనలు తెలిపిన పొట్లకాయల సంయుక్త..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 2 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన వాలీబాల్ స్పోర్ట్స్ స్టూడెంట్ పొట్లకాయల సంయుక్త ముదిరాజ్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకిటి శ్రీహరి అన్నకి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ రాష్ట్రంలో స్పోర్ట్స్ విద్యార్థులకు మీ యొక్క సేవలు మీ యొక్క ఆశీర్వాదాలు ఎప్పటికీ ఉండాలని స్పోర్ట్స్ రంగాన్ని ముందుకు తీసుకెళ్లి స్పోర్ట్స్ లో రాణిస్తున్న మహిళలకు చేయూతనివ్వాలని వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ముదిరాజుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు..





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 2 హైదరాబాద్ నీరుకుళ్ళ గ్రామంలో ముదిరాజులు పవిత్రంగా కొలిచే పెద్దమ్మతల్లి బోనాలు బుధవారంరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. డప్పు వాయిద్యాలతో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించినారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పిట్టల ప్రభాకర్, వైస్ చైర్మన్ నీలం రాజు,ప్రధాన కార్యదర్శి మానగాని రాజు ,మానగాని మహేందర్, దుండి రమేష్, ఉడుత మహేందర్ , కావటి లక్ష్మీనారాయణ,కొండమీది భిక్షపతి, పెద్ద మనుషులు మానగాని మల్లికార్జున్ ,సిద్ద భిక్షపతి, మానగాని జనార్దన్,దుండి చిరంజీవి, మానగాని విజేందర్,కుల సభ్యులు పిట్టల రాజేందర్, మానగానీ శంకర్ జిర్ర శ్రీకాంత్,సాదు కుమార్, మానగాని పైడి,సిద్ద గణేష్ మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ను పరిశీలించి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చిన ఆర్టిసి అధికారులు

-రోడ్డు మరమ్మత్తుల కోసం రూ. 14 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



బండలేమూరు మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:గత కొన్ని రోజుల క్రితం బండలేమూర్ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బండలేమూర్ గ్రామం నుంచి పోర్లగడ్డ తండా కు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టిసి అధికారులకు అర్జీ సమర్పించారు. ఆర్టిసి అధికారులు బుధవారం తండాకు వెళ్లే రోడ్డు ను పరిశీలించి తొందరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన ఆర్టిసి అధికారులు. ఈ సందర్భంగా బండలేమూర్ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ... తండాకు వెళ్లే రోడ్డు గుంతలమయంతో ఉండటం, వర్షాకాలం ప్రారంభ దశలోనే ఇలా ఉంటే మున్ముందు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉండటం వలన రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్ని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి విన్నవించిన వెంటనే రోడ్డు మరమ్మత్తు కోసం 14 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని, రోడ్డు కు శాశ్వతంగా ఆరు నెలలో బిటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని, ఎమ్మెల్యే రంగారెడ్డి హామీ ఇచ్చారని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, కేలోత్ దూదియా నాయక్, ఆర్టిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేట్ విద్యాసంస్థలలో పుస్తకాల దందా



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల కేంద్రంలో ఉన్న స్కూల్ పుస్తకాల దందాను అరికట్టాలని స్కూలు ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యాచారం మండలం కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ.. స్కూల్లో నిబంధనలు విరుద్ధంగా నోట్ పుస్తకాలు,టెక్స్ బుక్స్, యూనిఫాంలు పాఠశాలల్లోనే బహిర్గతంగా విక్రయిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల నుండి ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ రేటుకు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. యాచారం ఎంఈఓ కి సమాచారం ఇచ్చిన రాకుండా నిర్లక్ష్యం చేశారు. ప్రవేట్ పాఠశాలలో ఇష్టాసారంగా విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ మరోవైపు పుస్తకాల దందా వ్యాపారం చేస్తున్నారని అన్నారు. పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన చూసి చూడనట్లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడున్న విద్య అధికారి సరైన పద్ధతిలో పరిరక్షణ లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బుక్స్ అమ్ముతున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అజయ్,రోహిత్, హర్షిత్ ,వరుణ్ మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శైలజ ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరాజ్ సంఘం సభ్యుడు పులుగుజ్జు జగదీష్ డిమాండ్.





తిరుమలాయపాలెంమన సాక్షి గొంతుకభారత రక్షణ శాఖ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న వ్యక్తి చేసిన నిర్వాహకం వల్ల నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాడు అనిటిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరాజ్ సంఘం సభ్యుడు పులుగుజ్జు జగదీష్ అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన పులుగుజ్జు ఉపేందర్, కవిత దంపతులకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు కలరు. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురిని మహబూబాద్ జిల్లా గార్ల మండలం ములకనూరు గ్రామానికి చెందిన ఏదుల సంపత్ తో వివాహం జరిపించారు. ఎంతో అన్యోన్యంగా ఉన్న శైలజ సంపత్ లకు ఇద్దరు కుమారులు కలరు. ఎంతో సంతోషంగా వారి జీవితం గడిచే సమయంలో పిండిప్రోలు గ్రామానికి చెందిన శైలజ క్లాస్ మెంట్ ఓ వ్యక్తి చనువుగా మాట్లాడిన శైలజ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆమెని లొంగపరచుకొని శారీరకంగా వాడుకుంటూ పచ్చని కుటుంబంలో చిచ్చు పెట్టాడని అన్నారు ఇటీవల శైలజను తీసుకొని అతను సుదీర్ఘ ప్రాంతాలను తిప్పుతూ భర్తకు పిల్లలకు కుటుంబ సభ్యులకు తీవ్ర మనోవేదనకు గురిచేశాడు. పెద్దమనుషుల సమక్షంలో పలుమార్లు బుద్ధి చెప్పించిన పట్టించుకోకుండా నిత్యం శైలజకు ఫోన్లు చేస్తూ వాట్సాప్ లో తనతో సన్నితంగా ఉన్న ఫోటోలు పంపిస్తూ కుటుంబ సభ్యులను బెదిరిస్తూ ఇబ్బంది పెడుతున్నాడు. ఇట్టి గ్రామంలో శైలజను మందలించగా సుమారు వారం రోజుల క్రితం ఎలకల పేస్టును సేవించగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న శైలజను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా పరిస్థితి విషమించటంతో మహబూబాద్ తరలించారు. మంగళవారం రాత్రి 1:30 సమయంలో శైలజ తుది శ్వాస విడిచింది. శైలజ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసి శైలజ మృతికి కారణమైన వ్యక్తిని ఆర్మీ ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శైలజ కుమారులకు న్యాయం చేయాలని టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మత్స్యశాఖ సంఘ సభ్యుడు పులుగుజ్జు జగదీష్ డిమాండ్ చేశారు.


# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 02, (మనసాక్షి గొంతుక) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ ఘన్‌పూర్ మాజీ వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని తాటికొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రాజారపు రాజు, రామోజు కేదారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదువేల చొప్పున ఇద్దరికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు మారపాక రాములు, కిషన్ కుమార్, ప్రభుదాస్, ప్రభాకర్, ఉమ్మగోని రాజు, శ్రీరామోజు ఆంజనేయులు, అక్కెనపల్లి వెంకటయ్య, సత్తయ్య, బుచ్చయ్య, కుంభోజు గౌరీష్, బలిజ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఫార్మా బాధిత గ్రామాలలో అవగాహన యాత్ర

ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని ఫార్మా సిటీ బాధిత గ్రామాలలో రైతులు, కూలీలతో అవగాహన యాత్రను గురువారం నిర్వహించినట్లు ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి తెలిపారు. కురుమిద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి మేడిపల్లి అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు, రైతు కూలీలు, గ్రామ ప్రజల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## 15వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వెదిరే వేణుగోపాల్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:15 అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వెదిరే వేణుగోపాల్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవి తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయ సేవలు అందించేందుకు కృషి చేస్తానని అయన పేర్కొన్నారు.



# మదర్ థెరిస్సా సేవా సదనము నందు అన్న వితరణ

మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్

మధిర మండలం వంగవీడు వాస్తవ్యులు శీలం వెంకటేశ్వర రెడ్డి కృష్ణకుమారి దంపతుల చిన్న కుమార్తె హారిక రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. హారిక రెడ్డి మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ మీరు చదువుకునే చదువు లలో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము

వెంకటేశ్వర రెడ్డి కృష్ణకుమారి హరిత రెడ్డి పుట్టినరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు

మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము మధిర 8328226423 9550819885.



# నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలి

మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్జిల్లా వ్యవసాయ అధికారి అధ్యక్షతన మధిర మండలం విత్తన మరియు ఎరువుల దుకాణం డీలర్లకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ డి.పుల్లయ్య మాట్లాడుతూ నాణ్యమైన విత్తనములు ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు అలానే యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా తగినంతగా రైతులకు అందించాలని తెలిపారు. నిబంధనలను పాటించని డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను పైపాటుగా వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ విజయచంద్ర మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. అలానే జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసి స్టాక్ ను పరిశీలించి తగు సూచనలు పాటించాలని డీలర్లకు హెచ్చరించారు.

రాయపట్నం గ్రామంలోని పచ్చిరొట్ట వేసిన పొలంను సందర్శించి రైతులతో పచ్చిరొట్ట ఎరువుల యొక్క ప్రయోజనాలను ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. సహజసిద్ధంగా పచ్చిరొట్ట వాడకం వలన భూమిలో నత్రజని భాస్వరం పొటాష్ నిలువలు పెరుగుతాయని తెలిపారు. భూమి ఆరోగ్యంగా ఉంటుందని పచ్చిరొట్ట వేసి కలియ దున్నడం వల్ల రసాయనకి ఎరువులు వాడకం తగ్గుతుందని మరియు భూసారం పెరుగుతుందని వివరించారు. రైతులందరూ నానో డిఏపి నానో యూరియా పై పాటుగా వాడకం చేయాలని సూచించారు. దానివల్ల యూరియాలోని నత్రజని సమర్థవంతంగా పంటలకు ఉపయోగపడుతుందని తెలియజేశారు మరియు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ ఆత్మ కమిటీ సభ్యులు గోపాలరావు డీలర్లు టి.జిష్ణు కే గురుమూర్తి రైతులు పాల్గొన్నారు.